క్లుప్తంగా

తెలుగు భాషా దినోత్సవం



సాక్షి నెట్‌వర్క్: గిడుగు వెంకటరామ్మూర్తి జయంతిని పురస్కరించుకొని శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. రామ్మూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పలువురు మాట్లాడుతూ. వెంకట రామ్మూర్తి తెలుగు వాడక భాషా ఉద్యమ పితామహుడని ఆయన సేవలను కొనియాడారు.

మోడల్ స్కూల్ తనిఖీ

కురవి: మండలంలోని నేరడ మోడల్ స్కూల్‌ను మోడల్‌స్కూల్స్ జాయింట్ డైరెక్టర్ (జేడీ) దుర్గాప్రసాదరావు శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. విద్యార్థుల నైపుణ్యాలను పరిశీలించారు. పాఠశాలలో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను అభినందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ అక్తర్, వై.శ్రీకాంత్, పీడీ సురేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా ప్రదర్శన

గూడూరు/పెద్దవంగర/డోర్నకల్ /దంతాలపల్లి: గ్రామ పంచాయతీ సర్పంచ్, వార్డు సభ్యుల ఎన్నికల కోసం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాలతో ఓటరు జాబితా అందుబాటులో ఉన్నట్లు ఎంపీడీఓలు తెలిపారు. శుక్రవారం గ్రామ పం,చాయతీల్లో ఓటరు జాబితాను ప్రదర్శించారు. ఓటరు ముసాయిదాపై అన్నిరాజకీయ పార్టీల ప్రతినిధుల సమావేశానికి నాయకులు హాజరుకావాలని తెలిపారు.

బాలల అక్రమ రవాణాను అరికట్టాలి

తొర్రూరు: మహిళలు, బాలల అక్రమ రవాణా నిరోధానికి అందరూ సహకరించాలని సీడబ్ల్యూసీ చైర్ పర్సన్ డాక్టర్ నాగవాణి అన్నారు. ఎఫ్ఎంఎం సాంఘిక సేవా సంస్థ ఆధ్వర్యంలో 'బాలల అక్రమ రవాణా నిర్మూలన' అనే అంశంపై శుక్రవారం డివిజన్ కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో అవగాహన సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో ఎఫ్ఎంఎం ప్రాజెక్టు సమన్వయకర్తలు ఎర్ర శ్రీకాంత్, క్రాంతి, డైరెక్టర్ సహాయ, సీడీపీఓ కమలాదేవి, ఎంపీఓ పూర్ణచందర్‌రెడ్డి పాల్గొన్నారు.

ఒకరి అరెస్ట్

మహబూబాబాద్ రూరల్: రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్న మహిళ మృతికి కారణమైన వ్యక్తిని అరెస్ట్ చేశామని మహబూబాబాద్ టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి శుక్రవారం తెలిపారు. బయ్యారం మండలంలోని పెంకు తండాకు చెందిన ధరావత్ రమేష్ తనకు వ్యక్తిగతంగా పరిచయం ఉన్న, మహబూబాబాద్ సీపీఐ కాలనీకి చెందిన ఓ మహిళను తన ద్విచక్రవాహనంపై ఈనెల 23వ తేదీన ఎక్కించుకుని వెళ్తున్నాడు. అతివేగంగా నడపడం వల్ల మహిళ కిందపడి తీవ్రగాయాలయ్యాయి. చికిత్స పొందుతూ ఈ నెల 28వ తేదీ గురువారం మృతిచెందింది. సదరు మహిళ మృతికి కారణమైన రమేష్ ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు పంపించామని సీఐ తెలిపారు.

బైక్‌పైనుంచి పడి గాయాలు

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం గ్రామానికి చెందిన గంగావత్ మోహన్ శుక్రవాం గార్లకు బైక్‌పై వస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ పైనుంచి కిందపడి తలకు తీవ్రగాయాలయ్యాయి. వెంటనే 108లో గార్ల సీహెచ్‌సీకి తరలించి, మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఏరియా ఆసుపత్రికి తరలించినట్లు సిబ్బంది ప్రశాంత్, రేణుక తెలిపారు.

కార్యదర్శిపై ఫిర్యాదు

మరిపెడ రూరల్: మరిపెడ మండలం బీచ్‌రాజ్‌పల్లి గ్రామ కార్యదర్శిపై మరిపెడ పోలీస్ స్టేషన్, తహసీల్దార్, ఎంపీడీఓలకు ఫిర్యాదు చేసినట్లు మండలంలోని ఎల్లంపేట గ్రామానికి చెందిన రైతు ఎర్రబెల్లి ఉప్పల్ రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా శుక్రవారం బాధిత రైతు ఉప్పల్ రెడ్డి మాట్లాడుతూ.. తన భార్య ఇటీవల మృతి చెందితే నామినిగా తన కొడుకు ఎర్రబెల్లి యాకయ్య పేరు పెట్టించి రైతు బీమా కింద రూ.5లక్షలు ఇప్పించి వృద్ధుడైన తనకు అన్యాయం చేశాడని ఆరోపించాడు. కార్యదర్శిపై విచారణ చేపట్టి నాకు న్యాయం చేయాలని బాధిత రైతు వేడుకున్నారు. ఈ విషయంపై తహసీల్దార్‌ను వివరణ కోరగా భూమి రిజిస్ట్రేషన్‌కు సంబంధించిన యాకయ్య తరపున బీచ్‌రాజ్‌పల్లి కార్యదర్శి కార్యాలయానికి వచ్చినట్లు తెలిపారు.

పారిశుద్ధ్య పనులు చేపట్టాలి

గార్ల: గ్రామాల్లోని సైడ్ కాలువల్లో పేరుకుపోయిన పూడికతీత, పిచ్చి మొక్కలను వెంటనే తొలగించాలని సీపీఎం మండల కార్యదర్శి అలువాల సత్యవతి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆమె మాట్లాడారు. కార్యక్రమంలో శ్రీనివాసరావు, పెద్దవెంకటేశ్వర్లు, నాగమణి, సీహెచ్ ఎల్లయ్య, కొండయ్య పాల్గొన్నారు.

వీధిలైట్ల ఏర్పాటు

గార్ల: మండలంలోని పెద్దకిష్టాపురం పంచాయతీలో గంగావత్ రాంసింగ్ సొంతంగా రూ.10వేలతో పెద్దకిష్టాపురం, అంజనాపురం, చంద్రగిరి గ్రామాల్లో ప్రతీ పోల్‌కు వీధిలైట్లు ఏర్పాటు చేశారు. దీంతో గ్రామస్తులు ఆయనను అభినందించారు.

తగ్గుతున్న పశుసంపద

- యాంత్రీకరణతో పల్లె జీవనశైలిలో మార్పు
- పశుగ్రాసం కొరతతో పశుపోషణ కష్టాలు



పెద్దవంగర: ఒకప్పుడు పల్లెల్లో ప్రతి ఇంటి ఎదుట ఎద్దులు, ఆవులు, గేదెలు, మేకలు కదలాడేవి. ఉదయం సూర్యోదయం కంటే ముందే ఎద్దుల మ్రోగు గళం, పశువుల గొంతుకల శబ్దం పల్లెకు ప్రాణం పోసేది. పక్కనే పచ్చిక వేస్తున్న ఆవులు, గేదెల చుట్టూ పిల్లలు ఆడుతుండేవారు. కానీ ఆ దృశ్యాలు మాయమైపోయాయి. యాంత్రీకరణ వేగం, వర్షాభావం, పశుగ్రాసం కొరత అన్ని కలసి పల్లె జీవన శైలిని మార్చేశాయి. రైతు జీవితం విడదీయలేని భాగమై, సేద్యం పనుల నుంచి రవాణా వరకు సాహకరించిన పశువులు ఇప్పుడు పల్లెల్లో కనుమరుగవుతున్నాయి. గతంలో పాలు, పెరుగు, వెన్న, నెయ్యి పుష్కలంగా లభించేవి. పశువుల పెంపకం ద్వారా కుటుంబాల ఆర్థిక పరిస్థితి బలపడేది. కాడెద్దుల స్థానంలో ట్రాక్టర్లు, కల్టివేటర్లు, హార్వేస్టర్లు, డోజర్లు, రైతుల పనిని భర్తీ చేశాయి. ఫలితంగా ఎద్దుల బండ్ల సవ్వడి మాయమైంది.

పెద్దవంగరలో పశుసంపద గణాంకాలు...

మండలంలోని పలు గ్రామాల్లో ఆవులు 13,464, గేదెలు 9,812 మాత్రమే మిగిలి ఉన్నాయి. చాలా మంది రైతులు పాల కోసం మాత్రమే గేదెలను పెంచుతున్నారు. పశుల సంఖ్య తగ్గిపోవడం వల్ల పశువుల పేడ, తొక్కుడు గడ్డి వంటి సేంద్రియ ఎరువులు అందుబాటులో లేక రైతులు రసాయన ఎరువులపై ఆధారపడుతున్నారు. పశువుల తగ్గుదల వ్యవసాయ దిగుబడులపై నేరుగా ప్రభావం చూపుతోంది. పశువులు సహజ ఎరువుల లేమితో నేల పుష్టితగ్గి పంటల ఉత్పాదకత తగ్గుతోంది. పశువుల గళం మళ్లీ పల్లెల్లో మార్మోగేలా చేయడం ఇప్పుడు అత్యంత అవసరమని పలువురు పేర్కొంటున్నారు.

ప్రభుత్వం చొరవ చూపాలి



వానలు సకాలంలో రావు, పంటలు పండవు, పశువులను పోషించలేం. గిట్టుబాటు ధర లేక బతుకు భారమవుతుంది. గొర్రెల యూనిట్లు ఇచ్చిన విధంగానే పశువులను రైతులకు అందించాలి. పశుసంపదను కాపాడుకోవడానికి ప్రత్యేక పథకాలు అమలు చేయాలి. ఇంటింటికి పశువుల పెంపకానికి ప్రోత్సాహకాలు ఇవ్వాలి.

– జాటోతు కిష్టు, రంగీతండా, రైతు

వైద్యులు స్థానికంగా ఉండాలి

- ఎమ్మెల్యే కోరం కనకయ్య

గార్ల: వర్షాకాలంలో గ్రామాల్లో సీజనల్ వ్యాధులు అరికట్టేందుకు వైద్యులు, వైద్యసిబ్బంది స్థానికంగా ఉండాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య హెచ్చరించారు. శుక్రవారం గార్లలోని రైతువేదిక భవనంలో మండల అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సమీక్షా సమావేశానికి గైర్హాజరైన అధికారులపై చర్యలు తీసుకునేందుకు కలెక్టర్‌కు నివేదిక పంపాలని ఎంపీడీఓ మంగమ్మను ఎమ్మెల్యే ఆదేశించారు. నెలనెల జీతాలు తీసుకుంటూ గ్రామాల్లో వైద్యశిబిరాలు ఏర్పాటు చేయకుండా ప్రభుత్వాన్ని బదనాం చేస్తున్నారని పీహెచ్‌సీ వైద్యుడిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ వడ్లమూడి దుర్గాప్రసాద్, ఏఎంసీ చైర్మన్ రాంబాబు, గుండా వెంకట్‌రెడ్డి, మండల అధ్యక్షుడు దనియాకుల రామారావు, ఏఎంసీ డైరెక్టర్ అశోక్, భూక్యా నాగేశ్వరరావు, ఎం.వెంకట్ లాల్, కట్టా శ్రీనివాసరావు, పి.కిషన్, ఎల్.నాగేశ్వరరావు, ఎం.వెంకయ్య, కోల కుమార్‌గౌడ్, లెనిన్, తహసీల్దార్ ఆర్.శారద, ఎంపీడీఓ మంగమ్మ, సీఐ రవికుమార్, తదితరులు పాల్గొన్నారు.



గార్ల: సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కోరం కనకయ్య

ప్రజలకు అందుబాటులో ఉండాలి

బయ్యారం: మండలస్థాయి అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి వారి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. బయ్యారంలోని రైతువేదికలో మండల స్థాయి అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. అనంతరం కల్యాణలక్ష్మి, సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేశారు. ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రాంబాబు, తహసీల్దార్ నాగరాజు, ఎంపీడీఓ విజయలక్ష్మి, ఏఎంసీ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్లు, సొసైటీ చైర్మన్ మధుకర్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన

- ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్

మహబూబాబాద్ రూరల్: సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల ఆలోచనలకు అనుగుణంగా పాలన కొనసాగిస్తుందని ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్ అన్నారు. శుక్రవారం మహబూబాబాద్ ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కల్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఎమ్మెల్యే పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వంపై రూ.8 లక్షల కోట్ల అప్పులు ఉన్నా వాటికి మిత్తిలు కడుతున్నప్పటికీ పేద ప్రజల సంక్షేమాన్ని ఆపకుండా సీఎం రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని తెలిపారు. యూపీఏ చైర్ పర్సన్ సోనియాగాంధీ మహిళలకు 33శాతం రిజర్వేషన్ ఇవ్వాలని ఆలోచన చేస్తే బీజేపీ పట్టించుకోలేదని విమర్శించారు. యూరియా కొరతకు కేంద్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలన్నారు. ఈ సమావేశంలో జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, ఎండి.ఖలీల్, బొడ రవి, అంబటి మహేందర్ రెడ్డి, కొమ్ములు, రాములు, ఆరెందుల వెంకటేశ్వర్లు, బండోజు ఉపేంద్రచారి, సల్వాది దిలీప్, మాదరబోయిన యాకన్న పాల్గొన్నారు.



మహబూబాబాద్ రూరల్: చెక్కులు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే మురళీనాయక్

కళాశాల సమస్యలు పరిష్కరించండి

నెహ్రూసెంటర్: మహబూబాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని మెడికో విద్యార్థుల తల్లిదండ్రులు కోరారు. ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మురళీనాయక్‌ను కలిసి సమస్యలను శుక్రవారం వివరించారు.

ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి

మహబూబాబాద్ రూరల్: ప్రశాంత వాతావరణంలో గణేష్ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలని టౌన్ సీఐ గట్ల మహేందర్ రెడ్డి అన్నారు. గణేష్ మండపాల నిర్వాహకులతో శుక్రవారం సమావేశం ఏర్పాటు చేశారు. సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాత్రి 10 గంటల వరకు మాత్రమే మండపాల్లో దర్శనాలు ఉండాలన్నారు. ఏవైనా అనుమానాస్పద వస్తువులు కానీ, వ్యక్తులుకానీ కనిపించిన వెంటనే డయల్ 100 లేదా స్థానిక పోలీసులకు సమాచారం ఇవ్వాలని తెలిపారు. పోలీసుల తనిఖీల కోసం పాయింట్ పుస్తకం తప్పనిసరిగా ఉంచుకోవాలని, ప్రతీరోజు అధికారులు పరిశీలించి అందులో సంతకం చేస్తారన్నారు.

యూరియా పంపిణీలో ప్రభుత్వం విఫలం



కేసముద్రం: మాట్లాడుతున్న శంకర్‌నాయక్

కేసముద్రం/నెల్లికుదురు: రైతులకు యూరియా అందించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్ విమర్శించారు. శుక్రవారం కేసముద్రం, ఇనుగుర్తి మండల కేంద్రాల్లో జరిగిన పార్టీ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీలలో ఓటర్ లిస్టులు ప్రదర్శించారని, మనకు సంబంధించిన ఓట్లు, మన కుటుంబ సభ్యుల ఓట్లు ఉన్నాయా లేదా అనే విషయాన్ని పార్టీ శ్రేణులు పరిశీలించాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకుండా ప్రజలను మోసగించిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ గెలుపునకు కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో నాయకులు దుర్గేష్, దికొండ వెంకన్న, రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఎండి.నజీర్‌అహ్మద్, శ్రీనివాస్, రవీందర్‌గౌడ్, బేతమళ్ల చంద్రయ్య, మహేందర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

స్థానిక ఎన్నికలకు సిద్ధంగా ఉండాలి

- మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు

పెద్దవంగర: స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని, ఓటర్ల జాబితా లోపాలపై అప్రమత్తంగా ఉండాలని మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో పార్టీ ఇన్‌చార్జ్‌లు, మండల ముఖ్య నాయకులతో మండల అధ్యక్షుడు ఈదురు ఐలయ్య ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో దయాకర్ రావు పాల్గొని మాట్లాడారు. స్థానిక సంస్థల ఎన్నికల ఓటరు జాబితా రూపకల్పనలో ప్రభుత్వం అక్రమాలకు పాల్పడే అవకాశం ఉందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఓటర్ లిస్టు పట్టుకొని ఇంటింటికి తిరిగి, ఓటు హక్కు ఉన్నదో లేదో ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధించేందుకు అందరూ కలిసి కట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాలకుర్తి దేవస్థాన మాజీ చైర్మన్ రామచంద్రయ్య శర్మ, కేతిరెడ్డి సోమనర్సింహ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న దయాకర్‌రావు

ఘనంగా జాతీయ క్రీడా దినోత్సవం

హాకీ క్రీడాకారుడు ధ్యాన్‌చంద్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం జాతీయ క్రీడా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ధ్యాన్‌చంద్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా పలువురు క్రీడాకారులను సన్మానించారు.

– సాక్షి నెట్‌వర్క్



మహబూబాబాద్ అర్బన్: కేక్ కట్ చేస్తున్న సీనియర్ క్రీడాకారులు



తొర్రూరు: నివాళులర్పిస్తున్న మేరా యువ భారత్ ప్రతినిధులు



కురవి: మొద్దులగూడెంలో ధ్యాన్‌చంద్ చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న ఉపాధ్యాయులు



నర్సింహులపేట: క్రీడాకారులను సన్మానిస్తున్న ఉపాధ్యాయులు



గూడూరు: విద్యార్థులను సన్మానించిన ఎస్సై, ఎంఈఓ



కొత్తగూడ: ర్యాలీ నిర్వహిస్తున్న విద్యార్థులు



దంతాలపల్లి: నివాళులర్పిస్తున్న విద్యార్థులు , ఉపాధ్యాయులు

రైతులపై నిర్లక్ష్యం వీడాలి

నెహ్రూసెంటర్: దేశానికి అన్నంపెట్టే రైతన్నలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిర్లక్ష్యం వీడాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గునిగంటి రాజన్న అన్నారు. రైతులకు సరిపడా యూరియా సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ సంఘం ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలో శుక్రవారం రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమం నల్లపు సుధాకర్, రాజారావు, కోటయ్య, భూక్య లాలు, వీరన్న పాల్గొన్నారు.

విజయవంతం చేయాలి

దోర్నకల్: ముదిరాజ్ మత్స్యకారులకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయాలని ముదిరాజ్ మహాసభ జిల్లా ఉపాధ్యక్షులు మారబోయిన రాంభద్రం కోరారు. శుక్రవారం సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. మహబూబాబాద్‌లో ఈ నెల 31న జరిగే ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో చెన్నబోయిన అంజనేయులు, రామ్మూర్తి, అంజయ్య, శంకర్ పాల్గొన్నారు.

బాల్యవివాహాలకు పేదరికమే కారణం

కురవి: పేదరికం కారణంగానే బాల్య వివాహాలు జరుగుతున్నాయని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుడు పరికిపండ్ల అశోక్ అన్నారు. శుక్రవారం కురవి పోలీస్ స్టేషన్‌లో పోస్టర్లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఎస్సై గంగ్రాతి సతీష్, కానిస్టేబుళ్లు అనిత, మాధవి, స్థానికులు పాల్గొన్నారు.

సురవరం సుధాకర్‌రెడ్డికి నివాళి



నివాళులర్పిస్తున్న నాయకులు

కురవి: కురవి సీపీఐ కార్యాలయంలో సీపీఐ జాతీయ మాజీ కార్యదర్శి సురవరం సుధాకర్‌రెడ్డి సంస్మరణ సభ సందర్భంగా శుక్రవారం ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు నల్లు సుధాకర్‌రెడ్డి కరణం రాజన్న, తురక రమేష్, కన్నె వెంకన్న, బుడమ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.


సన్మానం

తొర్రూరు రూరల్: స్థానిక వ్యవసాయ మార్కెట్ కమిటీ కార్యదర్శి శ్రీపాద నిరంజన్ పదవీ విరమణ కార్యక్రమం శుక్రవారం ఓ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించారు. కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ అనుమాండ్ల తిరుపతిరెడ్డి మామునూరు ఏసీపీ వెంకటేష్, పీఏసీఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్, జేడీ శ్రీనివాస్, వైస్ చైర్మన్ భట్టు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా కుంకుమ పూజలు



మహబూబాబాద్ రూరల్: కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు



కేసముద్రంలో..

మహబూబాబాద్ రూరల్/కేసముద్రం /గార్ల/దోర్నకల్: వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం గణనాథుడి విగ్రహాల వద్ద మహిళలు కుంకుమ పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్ రావు, పాల్వాయి రామ్మోహన్ రెడ్డి, మార్నేని వెంకన్న, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి కృష్ణవేణి పాల్గొన్నారు.



గార్ల: గణేశుడి వద్ద కుంకుమ పూజలు చేస్తున్న మహిళలు

సంక్షిప్త సమాచారం

చెరువులపై మత్స్యకారులకే హక్కు

తొర్రూరు: చెరువులపై మత్స్యకారులకే హక్కు ఉంటుందని, దాని కోసం ప్రభుత్వం జీఓ తీసుకురావాలని ముదిరాజ్ మహాసభ జిల్లా అధ్యక్షుడు చిల్లా సహదేవ్ అన్నారు. ముదిరాజ్ మహాసభ ఆధ్వర్యంలో శుక్రవారం డివిజన్ కేంద్రంలో సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో అలువాల సోమయ్య, చంద్రమౌళి, యాకన్న పాల్గొన్నారు.

ఉపాధ్యక్షురాలిగా లక్ష్మి

దోర్నకల్: మాలమహానాడు మండల మహిళా ఉపాధ్యక్షురాలిగా రావుల లక్ష్మిని నియమిస్తున్నట్లు మండల ఉపాధ్యక్షుడు పగిడిపల్లి వీరరాజు ప్రకటించారు.

మా తల్లిని అప్పగించాలి

మరిపెడ రూరల్: అనారోగ్యంతో బాధపడుతున్న మా తల్లిపై దాడి చేసి ఈడ్చికెళ్లిన సోదరుడిపై చర్యలు తీసుకుని మా తల్లిని మాకు అప్పగించాలని బాధితురాలి కుమార్తెలు ఎల్ది లలిత, బుర్ర ప్రమీల ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా శుక్రవారం తమ గోడును విలేకరుల ఎదుట వెల్లబోసుకున్నారు. ఈ విషయం పై మరిపెడ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశామని తెలిపారు.

31న పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ సమావేశం

దోర్నకల్: ఈనెల 31న డోర్నకల్‌లో జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సమావేశం నిర్వహించనున్నట్లు జిల్లా పవర్‌లిఫ్టింగ్ అసోసియేషన్ అడహక్ కమిటీ సెక్రెటరీ బి.అశోక్‌కుమార్ శుక్రవారం తెలిపారు.

రేపు షాదీఖానా అభివృద్ధి కమిటీ ఎన్నిక

నెహ్రూసెంటర్: జిల్లా కేంద్రంలోని షాదీఖానా అభివృద్ధి కమిటీని ఈనెల 31వ తేదీన ఎన్నుకోనున్నట్లు ముస్లిం నాయకులు జాకీర్, జహీర్, ముబిన్ శుక్రవారం తెలిపారు.

నూతన కమిటీ ఎన్నిక

కేసముద్రం: కేసముద్రం మున్సిపాలిటీ పరిధి లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షుడిగా అల్లీ అశోక్ ఎన్నికైనట్లు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉపాధ్యక్షుడిగా దారావత్ భీమానాయక్, కార్యదర్శిగా గుగులోతు వీరన్న, కోశాధికారి జలగం వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా చిర్రబోయిన యాకన్న, కార్యవర్గ సభ్యులుగా దశరథం, శ్రీనివాస్, నాగరాజు, యాదవ్‌కుమార్, రాంబాబు, వై.రాజు, అశోక్, శివాజీ, రాజు, ప్రసాద్ ఎన్నికయ్యారు.

ఆర్థికసాయం



నెల్లికుదురు: మండలంలోని ఎర్రబెల్లిగూడెం గ్రామంలో గాదే ఉప్పలయ్య అనారోగ్యంతో ఇటీవలే మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మృతుడి స్నేహితులు బాధిత కుటుంబానికి రూ.22వేల ఆర్థికసాయాన్ని శుక్రవారం అందించారు.

యూరియా అందించాలంటూ ధర్నా

గార్ల: మండలంలోని రైతులందరికీ యూరియా అందించాలని డిమాండ్ చేస్తూ శుక్రవారం న్యూడెమోక్రసీ పార్టీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. కార్యక్రమంలో జడ సత్యనారాయణ, సక్రు, మాన్యా, రాధ పాల్గొన్నారు.

నాట్లేసి నిరసన

దోర్నకల్: మండలంలోని గొల్లచర్ల గ్రామ ప్రధాన వీధి గుంతలమయం కావడంతో శుక్రవారం సీపీఎం ఆధ్వర్యంలో రోడ్డుపై నాట్లేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు గంధసిరి శ్రీనివాస్, సైదులు, వెంకట్రాములు, అంజయ్య పాల్గొన్నారు.

మహిళ నిరాహార దీక్ష

కేసముద్రం: తనను ఇంట్లో ఉండవద్దని అత్తమామ వేధిస్తున్నారని ఆరోపిస్తూ, మున్సిపాలిటీ పరిధిలోని చైతన్యనగర్ కాలనీకి చెందిన సిహెచ్.వసంత అనే మహిళ తన కూతుర్లతో కలిసి అత్తగారింటి ఎదుట నిరాహార దీక్షకు దిగిన సంఘటన శుక్రవారం చోటుచేసుకుంది. ఈ మేరకు సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు వసంతను స్థానిక పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లారు. అనంతరం ఆమె అత్తామామలను పిలిపించి కౌన్సిలింగ్ నిర్వహించి, ఇరువురికి నచ్చజెప్పి పంపించినట్లు ఎస్సై మురళీధర్‌రాజు తెలిపారు.

పరామర్శ

నెల్లికుదురు: మండల కేంద్రంలో ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందిన ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు గుండెపాక ఉప్పలయ్య మాదిగ మృతి చెందాడు. మృతుడు కుటుంబాన్ని ఎమ్మార్పీస్ వ్యవస్థాపక అధ్యక్షుడు పద్మశ్రీ అవార్డు గ్రహీత మంద కృష్ణమాదిగ శుక్రవారం కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ఉద్యమకారుల ముఖ్య సలహాదారుడిగా సమ్మయ్య

నర్సింహులపేట: తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా ముఖ్య సలహాదారుడిగా నర్సింహులపేటకు చెందిన సమ్మెట సమ్మయ్యగౌడ్‌ను రాష్ట్ర అధ్యక్షుడు సీమా శ్రీనివాసరావు ప్రకటించారు.

వాటర్‌ప్లాంట్ ప్రారంభం

తొర్రూరు రూరల్: మండలంలోని కంఠాయపాలెం గ్రామ ఉన్నత పాఠశాలకు సీడీఎఫ్ ఆధ్వర్యంలో శుక్రవారం పాఠశాలలో వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించారు వాటర్ ప్లాంట్ సర్వీస్ ఛార్జీల నిమిత్తం దాత ప్రభాకర్‌రావు ఏటా రూ.6వేలు అందించేందుకు అంగీకరించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం తండా ప్రభాకర్, సీడీఎఫ్ ఆపరేషనల్ మేనేజర్ రమేష్, శ్రీనివాస్, ఏపీసీ చైర్ పర్సన్ నాళ్లం ఊర్మిళ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పోలీసుల అదుపులో గంజాయి ముఠా..!

బయ్యారం: గంజాయి రవాణాకు పాల్పడుతున్న ముఠాను బయ్యారం పోలీసులు అదుపులోకి తీసుకున్నట్లు తెలిసింది. ఈ విషయంపై బయ్యారం పోలీసులను వివరణ కోరగా సమాధానంను దాటవేశారు.

ఓటరు జాబితాలో అభ్యంతరాలపై ఫిర్యాదు

తొర్రూరు రూరల్: బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో మండలంలోని వెలికట్ట, నాంచారిమడూరు, గుడిబండ తండా, ఈదులకుంట తండాల్లో ఓటరు ముసాయిదా జాబితాలో అభ్యంతరాలపై కార్యదర్శులకు లిఖితపూర్వకంగా శుక్రవారం ఫిర్యాదు చేశారు. కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, అనుమాండ్ల ప్రదీప్‌రెడ్డి, పులి వెంకన్న, తక్కెళ్లపల్లి దేవేందర్‌రావు పాల్గొన్నారు.